# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.
DASHANEWS
.COM

ఆదివారం
31 08 2025

సంపుటి 1 సంచిక 122

పేజీలు : 02

UDYAM /
TS-09-0148996





మీ బొజ్జ గణపయ్యకు మీరు చేసే పూజలను అందరూ చూడాలని మీరు కోరుకుంటున్నారా..? అయితే దశ పత్రిక అందుకు సరైన ప్లాట్ ఫారంగా నిలుస్తుంది. మీరు చేస్తున్న గణపతి పూజలతో పాటు ప్రత్యేకంగా అలంకరించిన గణపతుల ఫోటోలను మీ ప్రాంతం వివరాలను మాకు వాట్సప్ చేయగలరు.

7337546647





పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ కుంట్లూరు లో గల సన్రైజ్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం.

...:: దశ పెద్ద అంబర్‌పేట::...



కారులో నిమజ్జనానికి బయలుదేరిన బొజ్జ గణపయ్య




# రేపట్నుంచి రేషన్ బంద్

## పెండింగ్ బకాయిలు చెల్లించాలని రేషన్ డీలర్ల డిమాండ్..

## సెప్టెంబర్ 4న అసెంబ్లీ ముట్టడి

**దశ, హైదరాబాద్**

తెలంగాణలో రేషన్ డీలర్లు ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో రేషన్ షాపులు బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డీలర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తమ సమస్యపై స్పందించకపోతే సెప్టెంబర్ 4న అసెంబ్లీని ముట్టడిస్తామని డీలర్లు హెచ్చరించారు.

ఐదు నెలలుగా కమీషన్ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. తెలంగాణలోని రేషన్ డీలర్లు .. ప్రజలు, ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1 నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కావాల్సి ఉంది. దీనికి మరో రెండు రోజులు సమయం మాత్రమే ఉండగా.. చివరి నిమిషంలో రేషన్ డీలర్లు ఊహించని షాకిచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.

### అసలేం జరిగింది..

పెండింగ్ బకాయిల విడుదల కోసం రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని తెలిపారు. రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను తక్షణమే రిలీజ్ చేయాలని కోరుతూ.. రేషన్ డీలర్లు.. రాష్ట్ర పౌరసరఫరాల భవన్ ఎదుట నిరసన తెలిపారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు సుమారు ఐదు నెలల కమీషన్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది.

ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి డీలర్లకు కమిషన్ బకాయిలను చెల్లించలేదు. అలానే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికి ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన కమీషన్ కూడా చెల్లించలేదని డీలర్లు తెలిపారు. అంతకు ముందు రెండు నెలల కమీషన్ కూడా చెల్లించలేదన్నారు. దీనికి సంబంధించి నెలకు రూ.25 కోట్ల చొప్పున.. 5నెలలకు కలిపి 125 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ పెండింగ్ బకాయిలను చెల్లిస్తేనే.. వచ్చే నెల రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. మరి ప్రభుత్వం వీరి డిమాండ్ మీద ఎలా స్పందిస్తుందో చూడాలి.

# బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం

**దశ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సంచలన నిర్ణయం ద్వారా 50% రిజర్వేషన్ సీలింగ్ కోటా పరిమితి ను, సడలించడాన్ని టార్గెట్ చేస్తోంది. ఈ దిశగా ప్రత్యేక జీవో గవర్నమెంట్ ఆర్డర్, జారీ చేయడానికి సిద్ధం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ ను ప్రత్యేక జీవో ద్వారా అమలు చేయనుంది. పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285 ఏ, లో సవరణలు చేయాలని కూడా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.ఈ సవరణతో బీసీ వర్గాలకు పంచాయతీ రాజ్ ఎన్నికలలో అధిక రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉంటుంది.ఈ సవరణ ద్వారా,బీసీ వర్గాలు ప్రాతినిధ్యం పెంచుకొని,వారికి మరింత స్థానం, అధిక అవకాశాలు కల్పించడానికి మద్దతు లభిస్తుంది.







# మాగంటి మరణం పట్ల సంతాపం



**దశ, హైదరాబాద్:** మాగంటి గోపీనాథ్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెడుతూ. ప్రజలకు వారందించిన సేవలు, వారితో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని స్మరించుకున్నారు. సౌమ్యుడు, మితభాషి, ప్రజలతో వారికున్న సత్సంబంధాల వల్లే మూడుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. 2014 నేను రెండోసారి ఎమ్మెల్యేగా, మాగంటి గారు తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంలో శాసనసభలో వారితో కలిసి పని చేశాం. రాజకీయ విధానాల్లో మార్పు వచ్చినప్పటికీ వ్యక్తిగత మిత్రుత్వం, వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేదు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. 1983 లో ఎన్ టీ రామారావు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. 1985 నుంచి 95 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా, ఎన్టీఆర్ విశ్వాస పాత్రుడిగా పనిచేశారు.

# యూరియాపై బిఆర్ఎస్ మెరుపు ధర్నా



**దశ, హైదరాబాద్:** యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు శనివారం మెరుపు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం స్పందించి ఎప్పటిలోగా పంపిణీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అసెంబ్లీ నుంచి అగ్రికల్చర్ కమిషనరేట్‌కు ర్యాలీగా వెళ్లారు. వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ తరువాత అగ్రికల్చర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన కేటీఆర్, హరీశ్ రావు, నిరంజన్ రెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేశారు.

# ఇక పై అసెంబ్లీకి రాను : రాజగోపాల్ రెడ్డి



**దశ, హైదరాబాద్:** కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో సంచలన ప్రకటన చేశారు. మద్దతుదారులతో అసెంబ్లీకి వచ్చిన ఆయన ఇకపై సభకు రానని అన్నారు. ప్రజలంతా వరద కష్టాల్లో ఉన్నారని వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిపారు. మంత్రి పదవి ఆశించి భంగపడిన కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రెషర్ పాలిటిక్స్‌కు మరింత పదును పెట్టారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు రాజగోపాల్ రెడ్డి తన మద్దుతుదారులతో భారీ ర్యాలీగా అమరువీరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఈ టైంలోనే మీడియాతో మాట్లాడుతూ సంచలన ప్రకటన చేశారు. "అమరవీరుల స్థూపం అంటే గుడితో సమానం. రాష్ట్రం కోసం ప్రాణాత్యాగం చేసిన అమరవీరులు ప్రజల గుండెల్లో సజీవంగా బ్రతికి వుంటారు. ఈ రోజు అసెంబ్లీ తరువాత మళ్ళీ అసెంబ్లీకి రాను. ప్రజలు వరద కష్టాల్లో ఉన్నారు. వారికి అండగా ఉండాల్సిన సమయం ఇది. వరద ప్రాంతాల్లో పర్యటిస్తా, వారికి అండగా ఉంటాను. " అని చెప్పుకొచ్చారు.

# ఎమ్మెల్సీగా అజారుద్దీన్.?



**దశ, హైదరాబాద్:** గవర్నర్ కోటలో ఎమ్మెల్సీలుగా కోదండరాం అజారుద్దీన్ పేర్లను సిఫార్సును చేస్తూ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోట ఎమ్మెల్సీల పేర్లను సిఫార్సు చేసింది, అయితే కోదండరాం పేరుతో పాటు ఈసారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించింది, రేవంత్ సర్కార్, తెలంగాణ లోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని.. ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. అంతేకాకుండా.. రిజర్వేషన్లలో సీలింగ్ క్యాప్ ఎత్తివేతకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్సీగా అజహరుద్దీన్ ఎంపిక ఆసక్తికరరంగా మారింది.

# బీబీనగర్ పెద్ద చెరువును పరిశీలించిన రాచకొండ సీపీ

**దశ, బీబీనగర్:** రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శనివారం నాడు బీబీనగర్ పెద్ద చెరువును సందర్శించి గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. తరువాత నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సలహాలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీలు ఆక్షాన్ష్ యాదవ్, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ, ఏసీపీ రాహుల్ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, బీబీనగర్ సిఐ ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ భువనగిరి సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 2 లక్షల 20 వేల ఎకరాల్లో పంట నష్టం

**దశ, హైదరాబాద్:** తెలంగాణలో గత మూడు రోజులుగా అత్యంత భారీ వర్షాలు పడుతున్నాయి. గత మూడు రోజులుగా మెదక్, కామారెడ్డి,ఆదిలాబాద్,నిజామాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడుతున్నాయి. జనజీవనం అస్తవ్యస్థమయ్యింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు తెగిపోతున్నాయి. ఊర్లకు ఊర్లు మునిగిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టపోయింది.రైతులు తీవ్రంగా నష్టపోయారు. భారీ వర్షాల కారణంగా పంట నష్టాలపై ఆగస్టు 29 ప్రాథమిక రిపోర్ట్ విడుదల చేసింది వాతావరణ శాఖ. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా పంటలకు తీవ్ర నష్టం కలిగించాయని తెలిపింది. వ్యవసాయ శాఖ విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొత్తం 28 జిల్లాల్లో 2 లక్షల 20 వేల443 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా లక్షా 43 వేల 304 మంది రైతులు నష్టపోయారని వ్యవసాయశాఖ అంచనా వేసింది.

అత్యధికంగా కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పంటల నష్టం ఎక్కువగా నమోదైంది. కామారెడ్డి జిల్లాలోనే 77 వేల394 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. మెదక్ జిల్లాలో 23 వేల169 ఎకరాలు, ఆదిలాబాద్‌లో 21 వేల276 ఎకరాలు, నిజామాబాద్‌లో 18 వేల 417 ఎకరాలు, కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలో 15 వేల 317 ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. ఆ తర్వాత అత్యధికంగా నష్టపోయిన జిల్లాల్లో మంచిర్యాల,ఖమ్మం, నిర్మల్, సూర్యపేట, సిద్దిపేట సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట,



గద్వాల ,పెద్దపల్లి, వనపర్తి, భూపాలపల్లి, మహబూబ్ నగర్ , ములుగు,సిరిసిల్లా, నాగర్ కర్నూల్, నల్గొండ, జగిత్యాల రంగారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలు ఉన్నాయి. జిల్లాల వారీగా చూస్తే వరి పంట అత్యధికంగా దెబ్బతింది. మొత్తం 1.09 లక్షల ఎకరాలు వరి నీట మునిగింది. పత్తి 60 వేల ఎకరాలు నష్టం చవిచూసింది. మెక్కజొన్న 16 వేల ఎకరాలు, వేరుశనగ 20వేల 900 ఎకరాల్లో దెబ్బతింది. సోయాబీన్, టమాట, మిర్చి, మినుములు, ఇతర హార్టికల్చర్ పంటలు కూడా గణనీయంగా దెబ్బతిన్నాయని తెలిపింది

దశ
నిజం.. నిర్భయంగా..

02
ఆదివారం
31-8-2025
WWW.DASHANEWS.COM



## బాలాపూర్ గణేష్ ని దర్శించుకున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**దశ, హైదరాబాద్;** బాలాపూర్ గణ నాధుడు నీ దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆయనకు ఘన స్వాగతం పలికిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు కోలన్ శంకర్ రెడ్డి , అందేలా శ్రీరాములు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జీ, రామచందర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వీరితో పాటు బీజేపీ కార్యవర్గ సబ్యులు పాల్గొన్నారు బాలాపూర్ కమిటీ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి గణ నాధుడు దర్శింప చేశారు శాలువ తో సన్మానించారు. ప్రహ్లాద్ జోషి మీడియా తో మాట్లాడుతూ సిద్ధ రామయ్య నే అన్నారు 1991లో బీజేపీ చీటింగ్ చేసి అధికారం లోకి వచ్చారు అని అనటం సమంజసం కాదు. కాంగ్రెస్ పార్టీ అప్పుడు రాలేదు , హిమాచల్ లో గెలిచాం, జార్ఖండ్ లో గెలిచాం. సనాతన ధర్మాన్ని కాపాడితే వస్తాము , కాంగ్రెస్ ప్రధాన మంత్రి తల్లి గారి గురించి చెప్పటం మేము ఖండిస్తున్నాం ఆమె తల్లి గురించి అణిచితి వ్యాఖ్యలు చేయటం సమాజసం కాదు రాహుల్ గాంధీ , సోనియా గాంధీ క్షమాపణ కోరాలి అని అన్నారు.

## వి(నండి)నాయక

వినాయక
వినుడి నాయక
విజ్ఞప్తిని మన్నించు నాయక

వినాయక
వినాశనాలను ప్రాలద్రోలి
విఘ్నాలను తొలిగించు నాయక

వినాయక
చవితి జరుపుకుంటాము
నీ భజన చేస్తుంటాము

వినాయక,ప్రతి ఇంట నీ ఉంటావు
ప్రతిరోజు పూజలందుకుంటావు
పాపాలకు ప్రాయచిత్తం చేస్తావు

వినాయక
మీ ఆశీస్సులు మాకివ్వు
మా అభివృద్ధికి తోడవ్వు

ప్రతి ఏటా పండుగే
ప్రశజలంతా మీ వెంటే నిలుస్తారు
పవిత్రంగా కొలుస్తారు

వాడ వాడన మండపాలు
ఆట, పాటలతో అలరిస్తు
చిన్న, పెద్ద సంబరాలు

సుఖశాంతులు ప్రసాదించు
ఆయురారోగ్యాలను అందించు
జనులందరిని ఆశీర్వదించు.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం
# పని చేసిన కామ్రేడ్ సురవరం: సీఎం రేవంత్



**దశ, హైదరాబాద్ :** నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పేరు చరిత్రలో శాశ్వతంగా ఉండే విధంగా రాష్ట్ర మంత్రిమండలిలో చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. తెలుగు విశ్వ విద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు, కోఠీ మహిళా విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టుకున్నాం. సామాన్య ప్రజల్లో చైతన్యం నింపి గోల్కొండ కోటను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న అందరికీ స్ఫూర్తిగా నిలవాలని ట్యాంక్‌బండ్‌పై విగ్రహాన్ని ప్రతిష్టించుకుంటున్నామన్నారు. ఈ సంస్మరణ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు , సురవరం విజయలక్ష్మి, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా , సీనియర్ నాయకులు కె. నారాయణ, కేవీపీ రామచందర్ రావు, రామకృష్ణ , శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కమ్యూనిస్టు నాయకులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ధర్నా



**దశ,తుంగతుర్తి:** రైతులు తమ పంట పొలాలకు సరిపడ యూరియా అందించాలని తహసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రైతులు ప్రైవేటు పెస్టిసైడ్ షాపుల వారు ఎక్కువ దొరకు అమ్ముకుంటూ యూరియాకు పోటీ మందులను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఇంకా మన దగ్గర రైతులు పక్క జిల్లాలకు వారి బంధువులకు అందిస్తున్నారని అయినప్పటికీ కొన్ని ప్రైవేటు షాపుల యజమానులు కొత్త సృష్టించి యూరియా తీసుకుంటే కొన్ని పురుగు మందులు పోటీ పెడుతూ రైతుల జేబులు చిల్లుకొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణమే రైతులకు అందుబాటులోనికి ఈ మండలంలోని రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వ రైడ్లకు అందివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, బిజెపి నాయకులు గాజుల మహేందర్, సిపిఐ నాయకులు రామస్వామి, రైతులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**దశ, తుంగతుర్తి :** తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ తన కింది మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఒక మహిళా వ్యవసాయ విస్తరణాధికారితో అసభ్యంగా ప్రవర్తించినట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చింది. గురువారం రాత్రి 10 గంటల సమయంలో తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ తన కింద పని చేసే తుంగతుర్తి మండలానికి చెందిన ఒక వ్యవసాయ విస్తరణ అధికారిణి తో ఫోన్ లో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఖచ్చితమైన ఆధారాలతో జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న జిల్లా కలెక్టర్ తక్షణమే తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై విచారణ నిర్వహించి వెంటనే నివేదిక సమర్పించాలని ఆయన జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు . జిల్లాలో మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.




యాచారం మండలం లో ఉన్న 24 గ్రామ పంచాయతీ లలో చాలా గ్రామాలలో ఓట్లు ఒక వార్డ్ నుండి మరొక వార్డ్ కు జంప్ అయినాయని, చాలా మంది ఇతర రాష్టాల వారి ఓట్లు కూడ ఉన్నాయని, కొన్ని గ్రామాలలో లేని కులాల వారి ఓట్లు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని ఎంపీడీఓ , తహసీల్దార్ కి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, గోగికర్ రమేష్, నడుకుడి కృష్ణ తదితరులు.-(దశ, యాచారం )

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యం లో ఉచిత వైద్య సౌకర్యాలు



**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామం లో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ లో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని వారి ఆరోగ్య సమస్యలను పరీక్షించుకున్నారు. ఈ కార్యక్రమం లో తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ రెడ్డి , తాజా మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెరుపాక గంగయ్య, గుండగాని నర్సయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మరికంటి వెంకటేష్ ,మండల యువజన కాంగ్రెస్ నాయకులు మిట్టగడుపుల నవీన్, బాలే రాములు, మిట్టగడుపుల సుధాకర్, జటంగి సౌనయ్య, వీరబోయిన శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డూ చోరీ



**దశ, హైదరాబాద్:** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి విజయపురి కాలనీ ఫేస్-2, రోడ్ నం.18 లో భారత్ మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మూర్తి ముందు పెట్టిన లడ్డూ దొంగతనం చేశారు కొంతమంది యువకులు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డు అయ్యాయి. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయటం తో పోలీస్ లు సీసీ కెమెరా దృశ్యాల ఆదరంగా దర్యాప్తు చేస్తున్నారు.

## మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

❖ *సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి, దాసు సాయికుమార్*



**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలో మౌలిక సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాస్ సాయికుమార్ విమర్శించారు. శనివారం సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏడవ వార్డులో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు రోజురోజుకు పేరుకు పోతున్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సిపిఎం శాఖ కార్యదర్శి రాచూరి జానకి రాములు, సహాయ కార్యదర్శి దున్న ప్రమోద్, నాయకులు రాచూరి భవాని, గోపాల్ రావు, చౌగాని లక్ష్మయ్య, సోమ గాని బాలాజీ, కావలి శ్రీను, రాచూరి నర్సయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ లో ఏర్పాటు చేసిన బడా గణపతిని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మనసురాబాద్ బిజెపి సీనియర్ నాయకులు మొరిశెట్టి సంతోష్ కుమార్ తదితరులు -(దశ మనసురాబాద్)



### వినాయకుడి కృపకు పాత్రులు కావాలి

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ప్రథమ పూజలు అందుకునే వినాయకుడి కృపకు ప్రతి ఒక్కరూ పాత్రులు కావాలని 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పంతంగి దశరథ రేణుక దంపతులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 14వార్డు లో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ , సంజయ్, సందీప్, సంజీవ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



### ప్రత్యేక పూజలు చేసిన మాజీ కౌన్సిలర్ జహీర్

**దశ సూర్యాపేట ప్రతినిధి :** గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని 32వ వార్డు మాజీ కౌన్సిలర్ జహీర్ అన్నారు. శనివారం 32వ వార్డుల్లో రాక్ స్టార్ యూత్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగరాజు, జె నాగరాజు, అహ్మద్ అలీ, రమేష్, గిరి, సాయి, చక్రి , కాజా, విగ్రహదాత వాయిలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.



### మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

దశ సూర్యాపేట ప్రతినిధి : గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు. జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన గణేశుడు విగ్రహ వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి యూత్ గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల మధు గౌడ్, అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్, గోపగాని గిరి, కె.సూరయ్య, నేరెళ్ల నరేష్ మిథున్, ఎతిన్, రామినేని శ్రీనివాస్, కారింగుల వేణు, రాజేష్, పోలగాని ఉపేందర్, గుణగంటి మధు తదితరులు పాల్గొన్నారు.




పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ కుంట్లూరు లో గల సన్రైజ్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న ఆసుపత్రి యాజమాన్యం -(దశ, పెద్ద అంబర్ పేట )

దశ
నిజం.. నిర్భయంగా..

03
ఆదివారం
31-8-2025
WWW.DASHANEWS.COM


## చరిత్రలో ఈ రోజు



- 1864: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జననం (మ.1945).
- 1925: సినీగీత రచయిత, సాహితీకారుడు ఆరుద్ర జననం (మ.1988).
- 1932: తెలుగు కథా రచయిత. రావిపల్లి నారాయణరావు జననం.
- 1934: తెలుగు సినిమా రచయిత రాజశ్రీ జననం (మ.1994).
- 1969: మాజీ భారత క్రికెట్ క్రీడాకారుడు జవగళ్ శ్రీనాథ్ జననం.
- 1907: ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రామన్ మెగసెసే జననం (మ.1957).
- 1997: బ్రిటన్ యువరాజు ప్రిన్స్ చార్లెస్ మాజీ భార్య ప్రిన్సెస్ డయానా దుర్మరణం (జ.1961).
- 2014: భారతీయ చిత్రకారుడు బాపు మరణం (జ.1933) (చిత్రంలో)
- 2020: భారతదేశ 13వ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణం.(జ.1935)

# సంచార జాతుల విముక్తి

## స్వాతంత్ర్య పోరాటం ఇంకా మిగిలే ఉంది




సత్యనారాయణ గుండ్లపల్లి
అధ్యక్షులు
తెలంగాణ డి.ఎన్.టి. అడ్వకేట్స్ ఫోరమ్


పరిచయం

### 31 ఆగష్టు



ఈ తేదీని దేశ చరిత్రలో పెద్దగా ఎవ్వరూ గుర్తు పెట్టుకోరు. స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగం, సామాజిక న్యాయం గురించి మనం మాట్లాడుతాం కానీ సంచార జాతుల విముక్తి దినోత్సవం అనే పదం ఇంకా చాలా మందికి తెలియదు. ఇది కేవలం ఒక దినోత్సవం కాదుబీ ఇది వందల ఏళ్లుగా అణచివేతకు గురైన, "జన్మతోనే నేరస్తులు" అనే ముద్ర వేసుకున్న లక్షలాది సంచారజాతుల కన్నీటి చరిత్రను గుర్తుచేసే రోజు.

విముక్తి అంటే స్వాతంత్ర్యం వచ్చిన రోజు మాత్రమే కాదు. నిజమైన విముక్తి అంటే ఒక వర్గం సమాజంలో గౌరవంగా జీవించగలిగే స్థితి. కానీ సంచారజాతుల విషయంలో అది ఇంకా దూరమైన కల. 1952లో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ రద్దయినా, దాని నీడ ఇంకా వీరి మీదే ఉంది. పాఠశాలల్లోని పిల్లలకు అవమానం, పోలీస్ స్టేషన్లలో అనుమానం, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్లక్ష్యం ఇవన్నీ వీరి నిత్యజీవిత భాగం. కాబట్టి 31 ఆగస్టు అనేది కేవలం చరిత్రను గుర్తు చేసుకోవడం కాదు, "సమాజం ఇంకా తన బాకీ తీర్చుకోలేదనే అంగీకారం".

### చరిత్రలో నలుగుతున్న చీకట్లు

**బ్రిటిష్ పాలనలో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ (1871)**

1871లో బ్రిటిష్ ప్రభుత్వం ఒక దారుణమైన చట్టాన్ని ప్రవేశపెట్టింది criminal tribe act(CTA) ఈ చట్టం ప్రకారం, కొన్ని సంచారజాతులను "జన్మతః నేరస్తులు"గా గుర్తించారు. వీరంతా చట్టబద్ధంగా నేరస్తులుగా నమోదు చేయబడ్డారు. అంటే:

- ఒక చిన్నపిల్ల జన్మించిన వెంటనే అతని పేరుపై "నేరస్థుడి" ముద్ర పడేది.
- పోలీస్ స్టేషన్లలో ప్రతీ కుటుంబం రిజిస్టర్ చేయించుకోవాలి.
- ఒక ఊరి నుండి మరొక ఊరికి వెళ్లాలంటే పాస్ సిస్టమ్ ద్వారా అనుమతి తీసుకోవాలి.
- ఎప్పుడైనా "అనుమానాస్పదంగా" ఉంటే పోలీసులు అరెస్టు చేసుకోవచ్చు.

ఇలా వందల జాతుల జీవితం బంధితులయ్యింది.

### సంచారం ఒక నేరమా?

భారతీయ సమాజంలో వందల ఏళ్లుగా అనేక వృత్తులు, సంస్కృతులు సంచారజాతులచేత అభివృద్ధి చెందాయి.

- మారు మూల గ్రామాలకు సైతం సూర్యుడు ఉదయించకముందే నెత్తిన గంప, సంకన బిడ్డను పెట్టుకొని, స్త్రీలకు అవసరమైన బొట్టు, కాటుక, దువ్వెనలు, గాజులు తీసుకువెళ్ళేది వేరే, బొమ్మలాట, సంగీతం, జానపద కళలు సామాన్య జనానికి అర్థమయ్యేలా జనాల్లోకి తీసుకెళ్ళింది వీరే.
- గడపల వద్దకు వచ్చి కత్తి పదును పెట్టినవారు వీరే.
- వానకాలం రానున్నదని పూర్వకాలంలో చెప్పిన జ్యోతిష్కులు వీరే.

  కానీ బ్రిటిష్ పాలకులకు వీరి జీవన విధానం అర్థం కాలేదు. స్థిర నివాసం లేని జీవితం అంటే "నేరం" అనే తర్కం పెట్టారు. ఇలా ఒక వలస పాలక చట్టం వందల ఏళ్ల వృత్తులను, జీవన విధానాన్ని నాశనం చేసింది.

### రాజకీయ ఉద్దేశ్యం

**బ్రిటిష్ ప్రభుత్వానికి ఈ చట్టం ద్వారా రెండు ప్రయోజనాలు ఉన్నాయి:**

1. వీరి సంచారం నియంత్రించడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల రక్షణ, ఆహారము కల్పించకూడదని వీరిని తిరుగుబాటుదారులను పేరుతో అణచివేయడం.
2. సమాజంలో వీరిని "అపరాధులు"గా ముద్ర వేయడం ద్వారా శాశ్వత అనుమాన వాతావరణం సృష్టించడం.

   అంటే criminal tribe act (CTA) కేవలం చట్టం కాదు ఇది ఒక సామాజిక బంధన యంత్రాంగం.

### స్వాతంత్ర్యం తర్వాతి మార్పులు

1952 CTA రద్దు, కానీ నిజమైన విముక్తి కాదే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా criminal tribe act వెంటనే రద్దు కాలేదు. 1949లో జాతీయ స్థాయిలో ఈ చట్టంపై వ్యతిరేక వాదనలు వినిపించాయి. చివరికి 1952లో రద్దు అయ్యింది. దాంతో వీరిని "డీనోటిఫైడ్ ట్రైబ్స్" (DNT) లుగా పిలవడం మొదలుపెట్టారు. కానీ సమస్య ఒకటే "నేరస్థులు" అనే ముద్ర మాత్రం తొలగిపోలేదు.

- సమాజం వీరిని అంగీకరించలేదు.
- పోలీసులు ఇంకా వీరిని "అనుమానితులు"గానే చూశారు.
- ప్రభుత్వ పథకాలు వీరి వద్దకు చేరలేదు.

### విముక్తి తర్వాత వాస్తవాలు

1952లో CTA రద్దయింది. కానీ అదే సమయంలో కొత్త చట్టం virtual offenders act (HOA) తీసుకొచ్చారు. ఈ చట్టం ప్రకారం "మరోసారి నేరం చేసే అవకాశం ఉన్నవారు" అనే వర్గంలో వీరిని ఉంచారు. అంటే పేరు మారినా, అసలు ముద్ర అలాగే కొనసాగింది.

### విముక్త, జాతులు : -

**పేరు వెనుక ఉన్న బాధ**

"డీనోటిఫైడ్ ట్రైబ్స్ విముక్త (DNTs)" అనే పేరు విన్నప్పుడు సాధారణ పాఠకుడికి ఇది ఒక సాధారణ వర్గీకరణలా అనిపించవచ్చు. కానీ ఇది చరిత్రలోని ఒక గాయానికి గుర్తు.

- "నోటిఫైడ్ ట్రైబ్" అంటే 1871 (CTA) లో "నేరస్తులు" అని గుర్తింపు పొందిన తెగలు.
- "డీనోటిఫైడ్" అంటే 1952 తర్వాత ఆ గుర్తింపు నుంచి విముక్తి పొందిన తెగలు.
- అంటే ఈ పేరే ఒక కాలం వరకు నేర ముద్ర ఎంత బలంగా వేసిందో చూపుతుంది.

### సంచార జాతులు :--

నోమాడిక్ తెగలు అంటే స్థిర నివాసం లేకుండా, ఒక చోట ఎక్కువకాలం ఉండకుండా సంచారం చేసే వర్గాలు. వీరి జీవితం సాంప్రదాయ వృత్తులపై ఆధారపడి ఉంటుంది.

- కత్తుల పదును పెట్టడం,
- కొన్ని కులాల ఆడవారు ఊరూరి వెళ్లి స్త్రీల అలంకరణకి సంబంధించిన వస్తువులు అమ్మడం, మగవారు అడవిలో వలలు వేసి షికారు చేయడం
- జానపద కళలు ప్రదర్శించడం,
- జానపద వైద్యాలు చేయడం,

ఇవి వీరి జీవనోపాధులు.

### అర్ధ సంచార జాతులు :--

ఇవి పూర్తిగా సంచార జీవనం గడపవు. కొంతకాలం ఒక ప్రాంతంలో ఉంటారు, మళ్లీ ఇంకో ప్రాంతానికి కదులుతారు. వ్యవసాయం, చిన్న చిన్న వృత్తులు, కాలానుగుణ వలస జీవితం వీరి లక్షణాలు.

### న్యాయపరమైన వేదికలు- రాజ్యాంగ హామీలు

భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు ఇస్తుంది. ఆర్టికల్` 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 15 (వివక్ష నిషేధం), ఆర్టికల్ 21 (జీవన హక్కు) ఇవన్నీ ఈ వర్గాలకూ వర్తిస్తాయి. కానీ వాస్తవంలో మాత్రం ఇవి ఎక్కువగా అందలేదు.

### తెలంగాణలో ప్రత్యేక పరిస్థితులు

2014లో తెలంగాణ రాష్ట్రం సమానత్వం అభివృద్ధి అనే నినాదాలతో ఏర్పడినప్పుడు సంచారజాతులలో ఒక కొత్త ఉత్సాహం వచ్చింది ఇకపై మన వర్గాలకు ప్రత్యేకత వస్తుందని దాదాపు 12 సంవత్సరాలు గా అత్యంత వెనుకబడిన సంచార జాతులు ఇంకా ఆ వాగ్దానాల విలుపలే ఉన్నారు

**తెలంగాణలో 70- 75 సంచారజాతులు**

కొన్ని కులాలు SC లో , కొన్ని కులాలు ST లో మరి ఇంకొన్ని కులాలు BC లో జాబితాలో ఉన్నాయి వెలసి రాష్ట్ర జనాభాలో దాదాపు 10 % ఉంటానని అంచనా..!

తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తామని వాగ్దానం చేసి అప్పటికి గత ప్రభుత్వం డిఎన్టి కార్పొరేషన్ ఇవ్వకుండా ఫెడరేషన్ ఉన్న కొన్ని సంచారజాతి కులాలను పక్కనపెట్టి హడావుడిగా, ఆర్భాటంగా 1000 కోట్లతో MBC కార్పొరేషన్ను ఏర్పాటు చేసింది కానీ ఆ కేటాయింపు కాగితాల వరకే పరిమితమైంది. నిధుల మంజూరు 1% కూడా దాట లేదు.

రాష్ట్ర అభివృద్ధి అంటే రోడ్లు భవనాలు అంతస్తులు పెరగడం కాదు అత్యంత వెనుకబడిన వర్గాలు గౌరవంగా జీవించే హక్కు పొందడం స్వరాష్ట్రంలో వీరు ఇంకా అనుమానితులు అవమాన పడుతూనే ఉన్నారు వీరిలో కొన్ని కులాలు రోడ్డు పక్కన భిక్షాటనలు, వీధి కళలు, చిన్న చిన్న పనులతో జీవన సాగిస్తా ఉన్నారు ఏ ప్రాంతంలో నేరం జరిగిన ఇప్పటికీ మొదటిగా పోలీసు వారు అనుమానించేది వీరినే..!

పట్టణీకరణ వల్ల వీరి సంప్రదాయ వృత్తులు దాదాపు అంతరించిపోయాయి కొత్త వృత్తులకు మారడానికి అక్షరాస్యత లేమీతో నైపుణ్య లోపం వలన ఉపాధి అవకాశాలు లభించలేదు

### రాజకీయ ప్రతినిధిత్వం - లేని వర్గం

- సంచారజాతుల సమస్యలో ఒక ప్రధాన అంశం రాజకీయ ప్రతినిధిత్వం లోపం.
- జ్యాంగం ఎస్సీ, ఎస్టీ, లకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇచ్చింది. కానీ సంచార జాతులు స్పష్టంగా వీరి హక్కులు తారుమారు అయ్యాయి.
- ఒకే జాతి వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు వర్గాలుగా వర్గీకరించబడిరది.

**ఉదా:** ఒక జాతి మహారాష్ట్రలో ఓ.బి.సి., కర్ణాటకలో ఎస్సీ, ఆంధ్రప్రదేశ్‌లో ఎస్టీగా గుర్తింపు పొందింది. దీని వల్ల వీరు సార్వత్రిక రాజకీయ శక్తిగా ఎదగలేకపోయారు.

పార్లమెంట్‌లో, అసెంబ్లీలలో వీరి కోసం మాట్లాడే నాయకులు గానీ, కొట్లాడే పాలకులు గానీ ఎవరూ లేరు. పెద్ద కులాలు, వర్గాల సమస్యలు బలంగా వినిపిస్తాయి.

రాజకీయ పార్టీలకు "సంచారజాతులలు ముఖ్యమైన ఓటు బ్యాంక్ కాదు" అన్న దృష్టితో పక్కన పెట్టబడ్డాయి.



> సమాజం వారిని నేరస్తులుగా ముద్ర వేసింది కానీ రాజ్యాంగం వారిని పౌరులుగా గౌరవించాలి
>
> **సుప్రీంకోర్టు న్యాయమూర్తి**
>
> ఈ మాటల్లోనే సమస్య మొత్తానికి గుండె బలం దాగి ఉంది

### కమిషన్లు మరియు నివేదికలు

**అయ్యంగార్ కమిటీ (1949)**

CTA రద్దు చేయడానికి ముందు, ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఇది నేరస్తుల ముద్ర తప్పు అని తేల్చి చెప్పింది. కానీ దాని సూచనలు పూర్తిగా అమలు కాలేదు.

**కాలెల్కర్ కమిటి (1953- 55)**

DNT సమస్యలపై మొదటి సారిగా రాష్ట్రస్థాయిలో సిఫారసులు చేసింది.

- విద్యలో ప్రత్యేక రిజర్వేషన్
- ఉపాధి పథకాలు
- పోలీస్ వేధింపుల నివారణ

  అయితే ఇది కూడా కాగితాలకే పరిమితం అయింది.

**రేణుకే కమీషన్ (2008)**

డా. బాలకృష్ణ రెణుకే చైర్మన్‌గా ఏర్పడిన ఈ కమిషన్ చరిత్రాత్మకమైన నివేదిక ఇచ్చింది.

- 10 కోట్లకు పైగా జనాభా ఈ వర్గాలకు చెందినదని పేర్కొంది.
- వీరికి ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని సూచించింది.
- అన్ని రాష్ట్రాలు గణాంకాలు సేకరించి వర్గీకరణ చేయాలని సిఫారసు చేసింది.

**బికురంజి ఇదాతే కమీషన్ (2015)**

శాశ్వత కమీషన్ ఏర్పాటు చేయాలని అదే విధంగా డెవలప్మెంట్ బోర్డు , స్కాలర్‌షిప్స్, పిల్లలకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించుట గురించి.

**నితి ఆయోగ్ అంచనాలు (2018)**

ఇదతే కమీషన్ సిఫారసు మేరకు జాతీయ స్థాయిలో DNT వెల్ఫేర్ & డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు చేసినప్పటికి, గ్రామస్థాయిలో ఉన్న సంచార జాతుల బిడ్డలకు అందిన సహాయం శూన్యం. డి .ఎన్ .టిలలో రాష్ట్రలలో ఎవరు ఎస్టీ కింద ఉన్నారు, ఎవరు ఎస్సీ కింద ఉన్నారు, ఎవరు ఓ.బి.సి. కింద ఉన్నారు అన్న గందరగోళం ఇంకా కొనసాగుతూనే ఉంది.

### ప్రధాన అవసరాలు

సంచారజాతుల సమస్య పరిష్కారం కోసం కేవలం మాటలే కాదు, సామాజిక, రాజకీయ, ఆర్థిక పునరావాసం అవసరనికి ప్రభుత్వం చేయవలసినవి:



1. దేశంలో 12 కోట్ల జనాభా ఉన్న వీరికి రాజ్యాంగబద్ధమైన 12% రిజర్వేషన్ ఇవ్వాలి
2. తెలంగాణ రాష్ట్రం 42% బి సి రిజర్వేషన్లలో వర్గీకరణ చేసి వీరికి ప్రత్యేక హోదా ఇవ్వాలి
3. ఇండ్ల మంజూరు భూ పంపిణీ జరగాలి
5. సమగ్ర గణాంక సేకరణ - ప్రతి రాష్ట్రం వీరి సంఖ్యలు ఖచ్చితంగా నమోదు చేయాలి.
3. విద్యలో హక్కులు - ప్రత్యేక వసతి గృహాలు, స్కాలర్‌షిప్‌లు, కోచింగ్ సెంటర్లు.
4. ఆరోగ్య హక్కులు - మాతృశిశు సంక్షేమం, ఆరోగ్య బీమా, మొబైల్ క్లినిక్‌లు.
5. వృత్తుల పునరుద్ధరణ - కళలకు సబ్సిడీలు, మార్కెటింగ్ సాయం.
6. సాంస్కృతిక పరిరక్షణ - జానపద కళలకు ప్రత్యేక అకాడమీలు.
7. న్యాయ రక్షణ - పోలీస్ వేధింపులు అరికట్టేందుకు నోడల్ అధికారులను నియమించి ప్రత్యేక చట్టాలు చేయాలి.

### ముగింపు

31 ఆగస్టు - సంచారజాతుల విముక్తి దినోత్సవం. ఇది కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కాదు. ఇది మనకు ఒక కఠినమైన ప్రశ్న వేస్తుంది: "1952లో చట్టపరమైన విముక్తి ఇచ్చాం. కానీ సమాజం, ప్రభుత్వం నేడు కూడా నిజమైన విముక్తి ఇచ్చిందా?" అంటే లేదనే చెప్పాలి. అసలైన విముక్తి అంటే:

- పిల్లలు పాఠశాలలో అవమానం లేకుండా చదవడం.
- కుటుంబాలు గౌరవంగా నివాసం పొందడం.
- కళాకారులు బతికే స్థితి పొందడం.
- సమాజం వీరిని పౌరులుగా గౌరవించడం.
- 31 ఆగస్టు మనందరికీ ఒక పిలుపు - "సంచారజాతుల హక్కులు సాధించేవరకు స్వాతంత్ర్యం పూర్తి కాలేదు."